క్లుప్తంగా

జిల్లా స్థాయిలో విద్యార్థుల ప్రతిభ



బహుమతి అందుకుంటున్న ఎం.ముఖేష్

మోత్కూరు : భువనగిరిలో తెలంగాణ సోషల్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ప్రతిభా పోటీల్లో మండలంలోని పాటిమట్ల విద్యార్థి ఎం.ముఖేష్ జిల్లా స్థాయి ద్వితీయ బహుమతి సాధించినట్లు పాఠశాల ఉపాధ్యాయుడు పి.కృష్ణయ్య శనివారం తెలిపారు. అదే విధంగా మోత్కూరు జెడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించిన పోటీల్లో కాసగాని పూజ ద్వితీయ బహుమతి, సుంకరబోయిన నరేష్ ప్రోత్సాహక బహుమతులు అందుకున్నట్లు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులను పాఠశాల హెచ్ఎం అగ్గిరాములు, ఉపాధ్యాయులు లింగమల్లు, సీహెచ్.స్వప్న, నాగలక్ష్మి, వీరాచారి, నరేష్, ఉప్పలయ్య, రామానుజమ్మ, కృష్ణవేణి తదితరులు అభినందించారు.

విరాళం అందజేత



విరాళం అందజేస్తున్న పింగళ్‌రెడ్డి

బీబీనగర్ : మండల కేంద్రంలో నిర్మిస్తున్న సీనియర్ సిటీజన్స్ భవనానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోళి పింగళ్‌రెడ్డి రూ.లక్ష విరాళాన్ని శనివారం సిటీజన్స్‌కు అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ సిటీజన్స్ కాసుల సత్యనారాయణ, ఆంజనేయశర్మ, లింగారెడ్డి, సత్తిరెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీల సంక్షేమానికి కృషిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న పెంటయ్య

రామన్నపేట : వ్యవసాయ కూలీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జెల్లెల పెంటయ్య కోరారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు వ్యవసాయ కూలీల కుటుంబాలకు భారంగా మారాయన్నారు. అనంతరం పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా బింగ కమలమ్మ, కార్యదర్శిగా మోటె అనూష, ఉపాధ్యక్షురాలుగా శానగొండ భాగమ్మ, మోటె శాంతి, సహాయ కార్యదర్శులుగా కేశబోయిన మంగమ్మ, మాండ్ర సునీత, కోశాధికారిగా మోటె మమత, సభ్యులుగా లక్ష్మి, చెర్కు పార్వతమ్మ, కట్టెల సరిత, ప్రేమలతను ఎన్నుకున్నారు.

మండల స్థాయి ఇంగ్లిష్ స్పెల్లింగ్, స్టోరీ టెల్లింగ్ పోటీలు



పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మండల స్థాయి ఇంగ్లిష్ స్పెల్లింగ్, స్టోరీ టెల్లింగ్ పోటీలు శనివారం నిర్వహించారు. ఈ పోటీలను స్థానిక ఉన్నత పాఠశాల హెచ్ఎం టి.అంజయ్య, ఈఎల్‌టీఏ జిల్లా కార్యవర్గ సభ్యులు బందారపు దుర్గాప్రసాద్, మండల బాధ్యులు ఈ.రాంప్రసాద్ ప్రారంభించారు. స్పెల్ విజార్డ్‌లో సీహెచ్.తేజశ్రీ మోత్కూరు ప్రథమ బహుమతి, కె.పూజ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాటిమట్ల ద్వితీయ బహుమతి, స్టోరీ టెల్లింగ్‌లో బి.అర్జున్ ప్రథమ బహుమతి, సీహెచ్.తేజశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ద్వితీయ బహుమతి సాధించారు. వారు ఈనెల 22న జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికైనట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వెంకటయ్య, దాచారం, దత్తప్పగూడెం, బుజిలాపురం ఉన్నత పాఠశాల హెచ్ఎంలు ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, ప్రమోద్ కుమార్, రవి, టీచర్ స్వప్న పాల్గొన్నారు.

ప్రతిభా పరీక్షలో జనంపల్లి విద్యార్థికి ప్రథమ బహుమతి

రామన్నపేట : మండలంలోని జనంపల్లి హైస్కూల్‌కు చెందిన పి.కిరణ్‌తేజ శనివారం చౌటుప్పల్‌లో నిర్వహించిన డివిజన్‌స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పరీక్షలో తెలుగు మీడియం విభాగంలో ప్రథమ స్థానం సాధించాడు. దీంతో విద్యార్థికి బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా కిరణ్‌తేజను హెచ్ఎం కె.రాధాకిషన్, ఉపాధ్యాయులు అభినందించారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన

యాదగిరిగుట్ట : మున్సిపాలిటీలోని 7వ వార్డులో రూ.10.25లక్షలతో నిర్మాణం చేస్తున్న సీసీరోడ్డు పనులకు శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్ శంకుస్థాపన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో గంజి సూర్యనారాయణ, శ్రీనివాస్, గోపి, సంతోష్‌రెడ్డి, లక్ష్మణ్, బాలరాజు, స్వామి, వెంకటేష్, ఆంజనేయులు, శ్రీను, పద్మ అరుణ ఉన్నారు.

మట్టిరోడ్లకు మరమ్మతులు



లక్ష్మాపురం - మునిపంపుల గ్రామాల మధ్య అధ్వానంగా ఉన్న మట్టిరోడ్డు



ఇస్కిళ్ల-ఉత్తటూరు గ్రామాల మధ్యగల మట్టిరోడ్డు

- 43.60కిలోమీటర్ల రోడ్ల మరమ్మతులకు రూ.2.07కోట్లు మంజూరు
- హర్షం వ్యక్తం చేస్తున్న ఆయా గ్రామాల ప్రజలు

రామన్నపేట : మండలంలోని పలు గ్రామాలను కలుపుతూ వేసిన పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ పరిధిలోని మట్టిరోడ్ల మరమ్మతులకు నిధులు ఎట్టకేలకు నిధులు మంజూరయ్యాయి. గత వర్షాకాలంలో కురిసిన వర్షాలకు దెబ్బతిన్న మండలంలోని 11రోడ్ల మరమ్మతులకు ప్రభుత్వం ఫ్లడ్‌డ్యామేజీ కింద రూ.2.07కోట్లు మంజూరు చేసింది. మంజూరైన ఈ నిధులతో రోడ్లపై మొరం పోయడంతో పాటు, అవసరమైన చోట కల్వర్టులను నిర్మించనున్నారు. ప్రస్తుతం పనులు టెండర్ల దశలో ఉన్నాయి.

తీరనున్న ప్రజల ఇబ్బందులు..

మండలంలోని పలు గ్రామాలను కలుపుతూ గతంలో వేసిన మట్టిరోడ్లు వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్నాయి. అదేవిధంగా పలుచోట్ల కోతకు గురయ్యాయి. గుంతలు ఏర్పడి రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. దీంతో ఆయా రోడ్లలో ప్రయాణించాలంటే ఇతర గ్రామాలకు వెళ్లే ప్రజలు, రైతులు నరకయాతన అనుభవించారు. వర్షాకాలంలో అయితే మరీదారుణంగా నడవలేని పరిస్థితులతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అదేవిధంగా ఆయా రోడ్లలో గతంలో నిర్మించిన కల్వర్టులు సైతం వర్షాలకు దెబ్బ తిన్నాయి. దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు అవసరమైన నిధుల మంజూరు కోసం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. దీంతో మండలంలోని ఆయా గ్రామాలకు వెళ్లే 11మట్టి రోడ్లకు సంబంధించి రూ.43.60కిలోమీటర్ల మేర మరమ్మతులకు రూ.2.07కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. ఇప్పటికే పనులను చేపట్టడానికి అధికారులు టెండర్లను కూడా పిలిచారు. నిధుల మంజూరుతోఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అధికారులు పనులు త్వరగా ప్రారంభించి నాణ్యతగా చేపట్టేలా చూడాలని కోరుతున్నారు.

గ్రామాల వారీగా మంజూరైన నిధులు..

మండలంలోని ఇస్కిళ్ల గ్రామం నుంచి మునిపంపులకు వెళ్లే రోడ్డు (3కిలోమీటర్లు) రూ.10లక్షలు, ఇస్కిళ్ల నుంచి ఉత్తటూరుకు (3కిలోమీటర్లు) రూ.15లక్షలు, బి.తుర్కపల్లి నుంచి మూసీరోడ్డుకు (2కిలోమీటర్లు) రూ.17.95లక్షలు, సూరారం నుంచి జగ్గన్నబావి (5కిలోమీటర్లు) రూ.18.50లక్షలు, లక్ష్మాపురం నుంచి మునిపంపుల (7కిలోమీటర్లు) రూ.19.10లక్షలు, నీర్నెముల-కొత్తగూడెం (6కిలోమీటర్లు) రూ.25లక్షలు, కక్కిరేణి నుంచి పిల్లిగూడెం (3కిలోమీటర్లు) రూ.25లక్షలు, కక్కిరేణి నుంచి మాండ్రకు (3కిలోమీటర్లు) రూ.10లక్షలు, సిరిపురం నుంచి పెద్దకాపర్తి వరకు (3.60కిలోమీటర్లు) రూ.26లక్షలు, సిరిపురం నుంచి తుమ్మలగూడెం వరకు (5కిలోమీటర్లు) రూ.18లక్షలు, బోగారం నుంచి నిధానపల్లి వరకు (3కిలోమీటర్లు) రూ.23లక్షలు మంజూరయ్యాయి.

గుంతలరోడ్లతో ఇబ్బంది పడుతున్నాము



మునిపంపుల - లక్ష్మాపురం గ్రామాల మధ్య మట్టిరోడ్డు గుంతలు ఏర్పడి అధ్వానంగా మారింది. వానాకాలంలో రాకపోకలు సాగించడానికి వీలు లేకుండా ఉంటుంది. దీంతో రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరు కావడం సంతోషకరం. పనులు త్వరగా చేయించి ఇబ్బందులు తొలగించాలి.

– కూనూరు సత్తయ్య, రైతు, మునిపంపుల

నిధుల మంజూరు హర్షణీయం



రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరు చేయడం హర్షణీయం. రోడ్ల దుస్థితిని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య స్వయంగా చూసి రైతులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు గ్రామప్రజల పక్షాన కృతజ్ఞతలు. భవిష్యత్‌లో బీటీరోడ్డు వేయాలి.

– గాదె పారిజాత, ఎంపీటీసీ, మునిపంపుల

పనులకు టెండర్లు పిలిచాం



మండలంలో ఆయా గ్రామాలకు వెళ్లే రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరయ్యాయి. పనులు చేపట్టడానికి ఇప్పటికే టెండర్లు పిలిచాం. టెండర్ ప్రక్రియ పూర్తికాగానే అగ్రిమెంట్ చేయించి ఎస్టిమేట్ ప్రకారం పనులు చేపడతాం. అవసరమైన చోట కల్వర్టుల నిర్మాణాలు చేపడతాం.

– బి.గాలయ్య, ఏఈ, పంచాయతీరాజ్, రామన్నపేట

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శనివారం మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు నార్కట్‌పల్లిలోని ఆయన నివాసంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలను కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషిచేయాలన్నారు. పార్టీలో చేరిన వారిలో శివగల్ల ముత్యాలు, వార్డుసభ్యులు నల్ల శివయ్య, మేడి అంజయ్యధనమ్మ, నల్ల పరశురాములు, నల్ల శంకరయ్య, పుట్టల సాయికుమార్, చంద్రయ్య, శివగల్ల యాదయ్య, మంటి మల్లేష్, పుట్టల నరేష్, శివగల్ల మల్లయ్య, శంకరయ్య, నల్ల మల్లయ్య, కొత్త పెంటయ్య ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, ఎంపీటీసీ దోమల సతీష్, గ్రామశాఖ అధ్యక్షుడు గర్దాసు విక్రం, కాటెపల్లి యాదయ్య, మంటి లింగస్వామి, నల్ల భాస్కర్, గొల్లపల్లి యాదయ్య, మల్లం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

మహా కుంభాభిషేకం పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

భువనగిరి : పట్టణంలోని శ్రీరాంనగర్‌లో గల శ్రీ వేంకటేశ్వర స్వామి నూతన ఆలయ ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా నిర్వహించే మహాకుంభాభిషేకం కార్యక్రమ పోస్టర్‌ను శనివారం ఆలయంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ.. ఫిబ్రవరి 2నుంచి 16వరకు జరిగే మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కృష్ణ, వైస్‌చైర్మన్ వెంకటేశం, సలహాదారులు నాగభూషణం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, టీఆర్ఎస్ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు గోమారి సుధాకర్‌రెడ్డి, గాదె శ్రీనివాస్, సతీష్ పాల్గొన్నారు.

మండల స్థాయి క్రీడా పోటీలు

భువనగిరి : మండలంలోని తాజ్‌పూర్ గ్రామంలో నెహ్రూ యువ కేంద్ర నల్లగొండ వారి సౌజన్యంతో స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను సర్పంచ్ బోమ్మారపు సురేష్ ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ర్యాకల సంతోష్‌శ్రీనివాస్, వార్డుసభ్యులు కొండల్, రామస్వామి, అరుణ్, కిరణ్, అసోసియేషన్ సభ్యులు శ్రీకాంత్, సురేష్, సంతోష్, నవీన్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

యువత సన్మార్గంలో నడవాలి

- జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న సందీప్‌రెడ్డి

వలిగొండ : నేటి యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సన్మార్గంలో నడవాలని జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎఫ్ఎస్‌సీఏ (ఫ్రెండ్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ సంస్థ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రీడలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎఫ్ఎస్‌సీఏ సంస్థ స్థాపించిన 40సంవత్సరాలలో వారు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని, వారు చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన అభినందనీయమన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, ప్రతి క్రీడాకారుడు స్నేహభావంతో క్రీడల్లో పాల్గొని గెలుపునకు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, ఎంపీపీ నూతి రమేష్, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాల్‌నర్సింహ, జెడ్పీటీసీ వాకిటి పద్మాఅనంతరెడ్డి, సర్పంచ్ బొల్ల లలిత శ్రీనివాస్, ఎంపీటీసీలు పలుసం రమేష్, కందారపు యశోద కోమురయ్య, పల్లెర్ల భాగ్యమ్మ రాజు, గూడూరు శ్రీధర్‌రెడ్డి, పనుమాటి మమత నరేందర్‌రెడ్డి, తుమ్మల వెంకట్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సంస్థ సభ్యులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని రాస్తారోకో



రాస్తారోకో నిర్వహిస్తున్న లారీ యజమానులు

చౌటుప్పల్ : ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని డిమాండ్ చేస్తూ పట్టణ కేంద్రంలో శనివారం లారీ యజమానుల సంఘం ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. లక్ష్మీదేవి కాలువ, జాజిరెడ్డిగూడెం ఇసుక ర్యాంపుల నుంచి ప్రాజెక్టులకు అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారన్నారు. పోలీసులు తనిఖీ నిర్వహించి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అక్రమ ఇసుక రవాణాతో తాము ఉపాధి కోల్పోతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సుర్వి యాదయ్య, సలావుద్దీన్, మాధవరెడ్డి, ప్రతాపరెడ్డి, నర్రి వెంకన్న, కాసుల జంగయ్య, సంతోష్, శ్రీనివాస్, శ్రీశైలం, సత్తిరెడ్డి, అంజయ్య ఉన్నారు.

సంప్రదాయాలకు ప్రతీక ముగ్గులు



ముగ్గులను పరిశీలిస్తున్న క్లబ్ సభ్యులు

భువనగిరి : పట్టణంలోని శ్రీర్ధ ఇంఫ్రా వెంచర్‌లో రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్, వాసవీ క్లబ్ భువనగిరి ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ముగ్గులు సంస్కృతి, సంప్రదాయలకు ప్రతీక అన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి రూ.10వేలు, ద్వితీయ బహుమతి రూ.7.500లు అందజేశారు. కార్యక్రమంలో శ్రీర్ధ ఇంఫ్రా ప్రాజెక్టు చైర్మన్ విజేందర్‌రెడ్డి, రోటర్లీ క్లబ్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, వాసవీ క్లబ్ అధ్యక్షుడు రవీందర్, జ్ఞానప్రకాష్‌రెడ్డి, రామకృష్ణ, కొండల్‌రెడ్డి, చంద్రశేఖర్, లావణ్య పాల్గొన్నారు.

పలు సంఘాల క్యాలెండర్లు ఆవిష్కరణ



బీబీనగర్ : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న రెడ్డి సంఘం నాయకులు



అడ్డగూడూరు : బీసీ రిజర్వేషన్ సాధన సమితి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు



రాజాపేట : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

చౌటుప్పల్ : పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్లను పట్టణంలో ఆర్డీఓ వెంకట ఉపేందర్‌రెడ్డి శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో వర్కాల కిశోర్, రేగట్టె రాజిరెడ్డి, మోటె సత్తయ్య, ఉపేందర్‌జీ, కేఆర్.మాధవరెడ్డి, సురేందర్‌రెడ్డి, గీతాంజలి, రవీందర్‌రెడ్డి, కృష్ణ, కమలాకర్‌రావు, రేఖ, నర్సయ్య, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

బీబీనగర్ : మండలంలోని రెడ్డి సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2023 నూతన క్యాలెండర్‌ను శనివారం ఆ సంఘం మండల అధ్యక్షుడు గోళి పింగళ్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు లింగారెడ్డి, భగవంతరెడ్డి, దేవేందర్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, నర్సింహారెడ్డి, మల్లారెడ్డి, రవీందర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని రఘునాథపురంలో శనివారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర నాయకుడు బుడిగె పెంటయ్యగౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు బింగి రమేష్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు బల్ల యాదేష్, గోలి ఉదయ్, డొంకెన భాస్కర్ గౌడ్, బింగి గణేష్, నరేందర్, చిన్నపోచయ్య, సిద్దులు, శివ, భాను, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ క్యాలెండర్..

అడ్డగూడూరు : మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణంలో టీఎస్‌యూటీఎఫ్ నూతన సంవత్సరం క్యాలెండర్ శనివారం ఎంపీపీ దర్శనాల అంజయ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రమౌళి, సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, రహిమున్నీసా, మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, కవిత, శ్యామల, రవికుమార్, ఆంజనేయులు, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో..

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి క్యాలెండర్‌ను శనివారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తుప్పతి బీరప్ప, పూజారి సైదులు, కుమార్, ఉప్పలయ్య, మల్లయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఏఓకు వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ ఏఓ నాగేశ్వరాచారికి వినతిపత్రం అందజేశారు. పరీక్షల్లో అనేక అవకతవకలు జరిగాయని అభ్యర్థులు అనేక రకాలుగా మానసిక వేదనకు గురవుతున్నారని వినతిలో పేర్కొన్నారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబొయిన మహేందర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వస్తువుల అభిలాష్, జిల్లా నాయకులు కంబాల వెంకటేశ్, అనంతుల నర్సింహ, రాజు, హరీష్ ఉన్నారు.

నిరుద్యోగ సమస్యను పెంచుతున్న కేసీఆర్



సమావేశంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

భువనగిరి : రాష్ట్రంలో ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయకుండా సీఎం కేసీఆర్ నిరుద్యోగ సమస్యను పెంచి కాలయాపన చేస్తున్నారని బీజేపీ భువనగిరి అసెంబ్లీ పాలక్, ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ బాలయ్య, జిల్లా ఇన్‌చార్జ్ నందకుమార్ అన్నారు. శనివారం పట్టణంలో బీజేపీ పోలింగ్ బూత్ కమిటీ సభ్యుల సమ్మేళన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి సైనికుడిలా పనిచేసి తెలంగాణలో అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో చిక్క కృష్ణ, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాశం భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్‌రావు, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మాయ దశరథ, కౌన్సిలర్లు రత్నపురం బలరాం, నల్లమాస సుమ, జనగాం కవిత, ఉదరి లక్ష్మి, ఉదయగిరి విజయ్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు చందా మహేందర్ గుప్తా, పట్టణ కమిటీ అధ్యక్షుడు ఉమాశంకర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

మోటకొండూర్ : ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను వెంటనే చేపట్టి ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని యూటీఎఫ్ మండల అధ్యక్షుడు సంజయ్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సంఘం 5వ రాష్ట్ర మహాసభల పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు హెల్త్ కిట్లు అందించాలని తహసీల్దార్ కార్యాలయలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పరమేశ్వర్‌రావు, వనిత, సత్యనారాయణ ఉన్నారు.

రామన్నపేట : రంగారెడ్డి జిల్లా మన్నెగూడలో జనవరి 13, 14తేదీల్లో జరిగే టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్ కోరారు. శనివారం మండల కేంద్రంలో మహాసభల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతలు చేపట్టాలని, పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సోషల్‌మీడియా జిల్లా కన్వీనర్ సిలువేరు అనిల్‌కుమార్, కె.సోని, కట్ట కృష్ణ, ఆనంద్, కృష్ణవేణి, కృష్ణయ్య, తిరుమల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, విజయ్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



ఉపాధ్యాయుల వేషధారణలో విద్యార్థులు

భువనగిరి : పట్టణంలోని జలీల్‌పురంలోని ఖాదీం జామియా ఇస్లామీయ ఆరేబియా పాఠశాలలో శనివారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల కమిటీ అధ్యక్షుడు షేక్ మీరా చౌదరి మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగలన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్ఎం పురుషోత్తంరెడ్డి, స్కూల్ కమిటీ సభ్యులు హబిబ్ ఉర్ రహమాన్, ఘఫర్ చౌదరి, సలావుద్దీన్, రబ్బాని, సుజావుద్దీన్, బుర్హాన్ ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

సమస్యలు పరిష్కరించాలి

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్ డిమాండ్ చేశారు. శనివారం ఆ వార్డులో పర్యటించి ప్రజలు నుంచి ఫిర్యాదులను స్వీకరించారు.

గ్రంథాలయానికి స్వంత భవనం నిర్మించాలి

తుర్కపల్లి : మండల కేంద్రంలో గ్రంథాలయానికి స్వంత భవనం నిర్మించాలని బీజేపీ మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన గ్రంథాలయ అభివృద్ధి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో నర్సింహులు, రమేశ్, సైదులు, మల్లేశం, రామచంద్రం పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

రామన్నపేట : పట్టణానికి చెందిన రిటైర్డ్ ఎక్సైజ్ ఎస్ఐ జిల్లా యాదగిరి జయంతిని పురస్కరించుకొని అయన అభిమానులు శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సుధీర్‌బాబు, డాక్టర్ మాధవాచారి, మోహన్, ప్రవీన్‌కుమార్ ఉన్నారు.

సంఘర్షణ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

తుర్కపల్లి : మండల కేంద్రంలో రవాణా రంగ కార్మికుల సంఘర్షణ యాత్ర వాల్‌పోస్టర్లను సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు పోతరాజు జహంగీర్ శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాఘవేంద్ర ఆటో యూనియన్ అధ్యక్షుడు బోయిని సత్తయ్య ట్రాన్స్‌పోర్ట్ రంగం జిల్లా ఉపాధ్యక్షుడు గుండెబోయిన బలరాం, జిల్లా కమిటీ సభ్యులు కట్కూరి వెంకటేశం, సోమన్న, గణేష్ ఉన్నారు.

'డబుల్' ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై గ్రామసభ

బీబీనగర్ : మండలంలోని కొండమడుగు గ్రామంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు శనివారం గ్రామసభ నిర్వహించారు. గ్రామంలోని నిర్మించిన 30ఇళ్లకుగాను 102మంది అర్హులను గుర్తించి సభలో తీర్మానం చేశారు. కాగా గ్రామంలోని దివ్యాంగులకు ఇళ్లను కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ అశోక్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

పశుసంపదను కాపాడుకోవాలి

చౌటుప్పల్ : రైతులు పశుసంపదను కాపాడుకోవాలని సర్పంచ్ కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ సురుగు రాజమ్మ అన్నారు. శనివారం మండలంలోని దేవలమ్మనాగారం గ్రామంలో దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, జి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

గుండాల : మండలంలోని మరిపడిగ గ్రామంలో ఆశ్రేయం హ్యాండ్ ఆఫ్ హోప్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా శిబిరానికి వచ్చిన సుమారు 250మందికి పలు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతిశోభన్‌బాబు, గ్రామ సర్పంచ్ దుంపల శ్రీనివాస్, పానుగంటి జాన్సన్, పానుగంటి సాలోమోన్, గ్రామపంచాయతీ కార్యదర్శి రాజు, శ్రీను, విజయ్, సురేష్, మేనేజర్ కెనడీ, సీనియర్ టెక్నిషియన్ జయరాజ్, డాక్టర్లు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

భువనగిరి : పట్టణంలోని పహడీనగర్‌కు చెందిన అంజుమారాకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శనివారం ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎండీ లయిఖ్ అహ్మద్, సయ్యద్ అహ్మద్, నయీమ్, మురళీకృష్ణ, అహ్మద్ బబ్లు, అజీమ్‌ఖాన్ ఉన్నారు.

వలిగొండ : మండలంలోని గోకారం గ్రామానికి చెందిన పలువురు అనారోగ్యంతో ఆసుపత్రితో చికిత్స పొందడంతో ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను స్థానిక టీఆర్ఎస్ నాయకులు శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కనికరపు రాము, నారి నర్సింహ, మల్లేష్, సురేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : ఈనెల 9న కరీంనగర్‌లో జరిగే ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల శంకర్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలో నిర్వహించిన సంఘం ముఖ్య నాయకులు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు చట్టభద్రత కల్పించాలని, డప్పు, చెప్పు కళాకారులకు పింఛన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పూట్ల యాదగిరి,సుగుణ, సుధాకర్, రామచంద్ర, సీతారాములు, శ్రీనివాస్ ఉన్నారు.